# బ్రాహ్మణ జన్మ యొక్క దివ్యత మరియు అలౌకికత.....16-4-77

**మర్యాదాపురుషోత్తములు, బాబా సమానంగా అయ్యేటువంటి, సదా శిరోకిరీటాలు, సదా బాబా యొక్క సర్వప్రాప్తుల తోడులో ఉండే పిల్లలతో బాప్‌దాదా మాట్లాడిన మహావాక్యాలు -**

వినటం మరియు ఇముడ్చుకోవటం. వినటం సహజంగా అనిపిస్తుంది,వింటూ ఉండాలనే అభిరుచి కూడా ఉంటుంది. ఈ కోరిక సదా ఉంటుంది అలాగే ఇముడ్చుకోవటం కూడా ఇంత సహజంగా అనుభవం అవుతుందా? ఇముడ్చుకోవటం ద్వారా బాబా సమానంగా అవ్వాలనే కోరిక సదా ఉంటుందా! ఇముడ్చుకునే స్వరూపం ఏమిటంటే బాబా సమానంగా అవ్వటం. ఇప్పటి వరకు మొదటి స్థితిలో ఉన్నారా, రెండవ స్థితిలో ఉన్నారా లేదా చివరి స్థితి వరకు చేనుకున్నారా! చివరి స్థితి ఏమిటంటే వినటం మరియు తయారవ్వటం. వింటున్నారు, తయారవుతారు మరియు తయారవ్వల్సిందే. కల్పపూర్వం కూడా తయారయ్యాము, ఇప్పుడు కూడా తప్పకుండా తయారవుతాము అనే ఈ మాటలు చివరి స్థితికి వచ్చేసరికి సమాప్తి అయిపోతాయి. ఒక్కొక్క మాట ఎలా వింటూ ఉంటారో అలా తయారవుతూ ఉంటారు. చివరి స్థితి వారి యొక్క లక్ష్యం మరియు మాట స్వరూపం ద్వారా స్పష్టంగా కనిపిస్తాయి. ఆత్మ యొక్క మొదటి పాఠం వింటున్నారు మరియు వినిపిస్తున్నారు కానీ చివరి స్థితికి చేరుకున్న ఆత్మ కేవలం మాటలు వినటం మరియు వినిపించే విధంగా ఉండదు వెనువెంట స్వరూపంలో స్థితులవుతుంది. దీనినే బాబా సమానంగా అవ్వటం అంటారు. స్వయం యొక్క మరియు బాబా యొక్క స్వరూపాన్ని లేదా గుణాలను లేదా కర్తవ్యాన్ని కేవలం వినిపించటమే కాదు కానీ ప్రతి గుణాన్ని మరియు కర్తవ్యాన్ని స్వరూపం ద్వారా అనుభవం చేయిస్తారు. ఎలా అయితే బాబా కేవలం వినిపించటమే కాదు అనుభవీమూర్తియో అలాగే తండ్రిని అనుసరించండి. సాకారంలో బాబాని చూసారు కదా, వినిపించటంతో పాటు కర్మలో స్వరూపంలో చేసి చూపించారు. వినటం, వినిపించటం మరియు స్వరూపంగా అయ్యి చూపించటం మూడు వెనువెంట నడిచేవి. ఇలా వినటం మరియు వినిపించటం మరియు చూపించటం వెనువెంట ఉన్నాయా? ఇప్పటి వరకు ఎంత విన్నారో అంత ఇముడ్చుకున్నారా! విశ్వం ముందు చేసి చూపించారా? చాలా తేడా ఉందా లేక కొద్దిగా తేడా ఉందా? ఫలితం ఏమిటి? వినటం మరియు వినిపించటం అయితే సాధారణ విషయమే. బ్రాహ్మణుల యొక్క అలౌకికత ఎంత వరకు కనిపిస్తుంది? ఎలా అయితే బాబా యొక్క మహావాక్యమేమిటంటే - నా జన్మ మరియు కర్మ ప్రాకృతికమైన మానవుల వలె ఉండదు, దివ్యమైనది మరియు అలౌకికమైనది అలాగే బాప్‌దాదాతో పాటు బ్రాహ్మణులైన మీ జన్మ కూడా సాధారణమైనది కాదు, దివ్యమైనది మరియు అలౌకికమైనది.ఏవిధమైన జన్మయో, ఏవిధమైన దివ్య నామమో అలాగే దివ్య అలౌకిక కర్మ ఉండాలి.

ఎలా అయితే ప్రతి ఒక్కరికి లౌకిక కులం యొక్క మర్యాదా రేఖ ఉంటుంది అలాగే బ్రాహ్మణకులం యొక్క మర్యాదల రేఖలో ఉంటున్నారా? ఏదైనా ఆకర్షణకు వశమై సంకల్పంలో కూడా మర్యాదా రేఖను ఉల్లంఘించటం లేదు కదా? అంటే రేఖ నుండి బయటికి రావటంలేదు కదా? శూద్రస్థితి యొక్క స్వభావం లేదా సంస్కారం స్మృతి రావటం అంటే తుచ్ఛమైనవారిగా అవ్వటం అంటే బ్రాహ్మణ పరివారం నుండి స్వయానికి స్వయమే వేరు చేసుకోవటం. రోజంతటిలో బాబా యొక్క తోడు ఎంత సమయం ఉంటుంది మరియు స్వయానికి స్వయమే ఎంత సమయం


Created by Universal Document Converter

వేరుగా అయిపోతున్నారు అనేది పరిశీలించుకోండి. మాటి మాటికి వేరు అయిపోయేవారు బాబా తోడు యొక్క అనుభవాన్ని, బాబా వెంట ఉండే అనుభవాన్ని , బాబా ద్వారా లభించే సర్వ ఖజానాల అనుభవాన్ని చేసుకోవాలనుకున్నా చేసుకోలేరు. సాగరుని ఒడ్డున ఉంటూ కేవలం చూస్తూనే ఉండిపోతారు, పొందలేరు. పొందాలి అనే కోరికతో ఉంటారు కానీ పొందాము అనే అనుభవం చేసుకోలేరు. జిజ్ఞాసువులుగానే ఉండిపోతారు. అధికారులుగా కాలేరు. రోజంతటిలో జిజ్ఞాసువుగా ఉండే స్థితి ఎంత సమయం ఉంటుంది మరియు అధికారి స్థితి ఎంత సమయం ఉంటుంది? మీ దగ్గరకు కూడా క్రొత్తగా ఎవరైనా వచ్చినప్పుడు వారిని మొదట జిజ్ఞాసువుగా చేస్తారు కదా! జిజ్ఞాసువు అంటే పొందాలనే జిజ్ఞాస ఉంటుంది. మీరు కూడా జిజ్ఞాసువులను వేరుగా ఉంచుతారు, సంగటనలోకి లేదా రెగ్యులర్ క్లాస్‌లోకి రానివ్వరు. వారు ఎప్పుడైతే ఇప్పుడు అనుభవం అయ్యింది, నిశ్చయం అయ్యింది అని చెప్తారో, తెలుసుకుని అంగీకరిస్తారో అప్పుడు సంగటనలోకి వచ్చే అవకాశం ఇస్తారు. జిజ్ఞాసువుగా ఉంటూ బాబా యొక్క తోడుతో లేదా కులం యొక్క తోడుతో అంటే సంగటన యొక్క తోడుతో సమీపంగా ఉండడానికి బదులు దూరంగా ఉండేవారిగా అనుభవం చేసుకోవటంలేదు కదా? అని స్వయాన్ని అడగండి.తోడుకి బదులు బుద్ధి ద్వారా వేరుగా అయిపోవటం లేదు కదా? పిల్లలకు బదులు అడిగే భక్తులుగా అవ్వటం లేదు కదా? శక్తి ఇవ్వండి, సహాయం చేయండి, మాయను పారద్రోలండి, యుక్తి చెప్పండి, మాయ నుండి విడిపించండి ఇలా అనటం ఇది బ్రాహ్మణ సంస్కారం కాదు. బ్రాహ్మణులు ఎప్పుడు పిలవరు. స్వయం బాబా బ్రాహ్మణులను రకరకాలైన బిరుదులతో పిలుస్తారు. తెలుసు కదా? మీకు ఎన్ని బిరుదులు ఉన్నాయి? బ్రాహ్మణులు అంటే పిలవటం సమాప్తి అయిపోవాలి. బ్రాహ్మణులు అంటే శిరోకిరీటాలు. ఎప్పుడు ప్రకృతి లేదా మాయ యొక్క మోహంలో ఉండేవారు కాదు, ఇలా శిరోకిరీటాలుగా అయ్యారా? మాయ వస్తుంది అంటే పాత సంస్కారాలకు, స్వభావాలకు వశం అవ్వటం, బాబా యొక్క శిరోకిరీటాలుగా కాలేరు విశ్వరాజ్య కిరీటధారులుగా కాలేరు.అనుభవం చేసుకోండి. స్వయం అనుభూతి కోర్స్ ఉంది కదా! మంచిది.

**సదా స్వయం బ్రాహ్మణ కులం యొక్క మర్యాదా రేఖ లోపల ఉండే మర్యాదా పురుషోత్తములకు, వినటం, వినిపించటం మరియు సమానంగా అయ్యేవారికి, ఇప్పుడిప్పుడే స్వరూపం ద్వారా చూపించేవారికి, సదా శిరోకిరీటాలకు, సదా బాబా యొక్క సర్వప్రాప్తుల తోడులో ఉండే శ్రేష్టాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**